

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన యం.వి. రామచంద్రారెడ్డి మరియు కుటుంబ సభ్యులు సన్మానిస్తున్న దృశ్యం


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 21 మార్చి 2023


## జిల్లా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం : పురిటిబిడ్డ శరీరంపై బొబ్బలు



మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త :

జిల్లా ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యుల నిర్లక్ష్యంతో ఓ పురిటిబిడ్డ శరీరంపై బొబ్బలు వచ్చాయి. వాటికి చికిత్స అందించకపోవడంతో చీములు పట్టాయి. వివరాలిలావున్నాయి. తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లెకు చెదిన మహేశ్వర్‌రెడ్డి బార్య అరుణారెడ్డి ఈనెల 15న జిల్లా ఆసుపత్రిలో రెండవ కాన్పులో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. కాగా డాక్టర్లు శస్త్రచికిత్స చేసి బిడ్డను బయటకు తీశారు. మూడురోజులగా బిడ్డ శరీరంపై వేడిబొబ్బలు వచ్చాయి. డాక్టర్లు పట్టించుకొని చికిత్స చేయకపోవడంతో అవి కాస్త చీములు పట్టాయి. ఆ నొప్పికి తట్టుకోలేక బిడ్డ పాలు తాగడం మానేసి ఏడుస్తున్నాడు. అయితే డాక్టర్లు అందుబాటులో ఉన్నా బిడ్డను పట్టించుకుని వైద్యం చేయకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని భాధిత కుటుంబీకులు చెబుతున్నారు. ఈ విషయాన్ని డాక్టర్లుకు నర్సులకు చెబుతున్నా వారు పట్టించుకోవడం లేదని అవేదన చెందారు. సోమవారం బిడ్డ పరిస్థితి విషమంగా మారడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శివాలయం భూములు ఆక్రమణ..

### నిర్మాణాలను నిలిపేసిన దేవాదాయ శాఖ సిబ్బంది
### రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు
### మెయిన్ రోడ్డు వెంట ఆక్రమణలు
### మాన్యం భూముల ఆక్రమణపై స్పందించని అధికారులు



మాన్యం భూముల్లో చేపడుతున్న నిర్మాణాలు.

బద్వేలు, మార్చి 20 ప్రభాతవార్త :

రూపరాంపేట శివాలయంకు సంబంధించిన మాన్యం భూములు ఆక్రమణలు యధేశ్ఛగా జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేరు. ఎక్కడ మాన్యం భూములు, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు ఉన్నాయో వాటిపై కబ్జాదారులు కన్నేసి దర్జాగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న శివాలయం పరిసర ప్రాంతాలలో స్థలాల విలువ లక్షల రూపాయలు పలుకుతుండడంతో కబ్జాదారులు చాకచక్యంగా ఆక్రమణలపై దృష్టి పెట్టారు. శివాలయం దేవస్థానానికి సంబంధించిన మాన్యం భూములు 9 ఎకరాలకు పైగా ఉన్నా వాటిలో కబ్జాలకు గురయ్యాయి. ముఖ్యంగా శివాలయంకు ఎదురుగా ఉన్న కుంట స్థలం అంతా దేవుని మాన్యం భూమిగా రిజిష్టర్‌లో పొందుపరిచారు. కొన్ని సంవత్సరాల క్రితం దాతలు ఇచ్చిన మాన్యం భూములు ఈ రోజు నెమ్మదిగా కబ్జాగా గురవుతున్నాయి. సర్వే నెంబర్ 891 లో 3 ఎకరాల 76 సెంట్లు, 891/1 లో 3 ఎకరాల 78 సెంట్లు, 872/3 లో 2 ఎకరాలు మాన్యం భూమి ఈ రోజు కబ్జాకు గురవుతున్నట్లు సమాచారం. వీటిలో 891 లో 3 ఎకరాల 76 సెంట్లకుగాను రోడ్డుకు ఆనుకొని ఉన్న ముందు భాగం అంతా కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిలో ముందు భాగంలో లక్షల రూపాయలు స్థలాల విలువ పెరగడంతో కబ్జాదారులు వాటిపై కన్నేసి పత్రాలు సృష్టించి కబ్జాకు పాల్పడుతున్నారని దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది సోమవారం నిర్మాణాలను నిలిపివేశారు. అంతే కాకుండా శివాలయం ఛైర్మెన్ రఘురామిరెడ్డి కూడా కబ్జా స్థలాలను పరిశీలించగా దేవాలయం మాన్యం భూమి అని గుర్తించి రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇలా పట్టపగలు కబ్జాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. మాన్యం భూమి కబ్జా జరుగుతున్న తీరును చూస్తుంటే ముందుగానే పథకం ప్రకారం పత్రాలు సృష్టించి చేస్తున్నారా? లేక ప్రభుత్వ భూమిలో పట్టాలు పొంది నిర్మాణాలు చేపడుతున్నారా? అనే దానిపై అధికారులు తేల్చాల్సి ఉంది. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల కబ్జాలు ఇష్టానుసారంగా పెరిగిపోతున్నాయి. రెవిన్యూ సిబ్బంది నిర్మాణాలు జరుగుతున్నా కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఎక్కడపడితే అక్కడ కబ్జాలు ఎక్కువ కావడంతో అధికారులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. ప్రభుత్వ భూములు, మాన్యం భూములు ఆక్రమణలు యధేశ్ఛగా జరుగుతున్నా వాటిపై చర్యలు తీసుకోకపోతే కబ్జాలు ఎక్కువైపోతాయని మండి పడుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు కూడా మాన్యం భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటిని రక్షించుకోకపోతే మాన్యం భూములు ఒక్క సెంటు కూడా దొరకదని పలువురు మండి పడుతున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి పెట్టి మాన్యం భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరుతున్నారు.

## కల్యాణ వేదిక ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు



కల్యాణ వేదికను పరిశీలిస్తున్న డిఎస్పీలు, కల్యాణ వేదిక మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిఎస్పీలు,

ఒంటిమిట్ట, మార్చి20, ప్రభాతవార్త:

ఒంటిమిట్టలోని సీతారాముల కలా ్యణ వేదికను సోమవా రం సాయంత్రం కడప డిఎసీ ్ప వెంకటశివారెడ్డి, పులివెందుల డిఎసీ ్ప శ్రీనివాసులు, కడప దిశా డిఎసీ ్ప వాసుదేవన్, జమ్మలమడుగు డిఎసీ ్ప నాగరాజులు పరిశిలించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాల ఏర్పట్లు పై పరిశీలి నకు వచ్చినట్లు వారు తెలిపారు.వచ్చేనెల 5వతేదీన జరిగే సీతారాముల కల్యాణ ఏర్పట్లు ను వారు పరిశీలించారు. కాల్యాణ వేదిక వద్ద బందోబసు ్తగురించి విఐఐ ీ గ్యాలరీస్, రూట్‌మ్యాప్, పబ్లిక్ గ్యాలరీస్, అన్నప్రసాదాలు పంపిణి చేసే షెడ్‌లు,సీతారాముల కాల్యాణం జరగే మెయిన్ దమాజ్, కల్యాణ వేదిక కు వచ్చే పబ్లిక్, విఐపి, వివిఐపి ఎంట్రెన్స్‌లు మొదలుగునవిపరిశీలించి బందోబస్తు గురించి ఏ విదంగా చేయాలి అన్నదానిపై క్షుణ్ణంగా పరిశీలించారు. కల్యాణ వేదిక దగ్గర సివిల్ ఇంజనీర్ పనుల ఇన్‌చార్జి ఆయన టిటిడి ఏఈ ఆమర్‌నాథరెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐ పురుషోత్తంరాజు, యస్ఐ మదుసూ దన్‌రావు సిబ్బంది

# దళిత రైతులంటే అంత చిన్నచూపా!

### - రోడ్డు మరమ్మతులు చేయాలని వేడుకున్నా పట్టించుకోని పాలకులు

ఓబులవారిపల్లె, మార్చి 20, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న జీవీ పురం పంచాయతీలోని గ్రామ దళిత రైతులకు గతంలో కొన్ని సంవత్సరాల క్రితం డి పట్టాలు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి అర్హులైన లబ్ధిదారులకు 3 ఎకరాల చొప్పున ప్రభుత్వం సాగు భూమిని పంపిణీ చేయడంతో గత 20 సంవత్సరాలుగా అరటి, బొప్పాయి, మామిడి తదితర పంటలను పండించుకొని వ్యవసాయమే జీవనోపాదిగా జీవిస్తున్నారు. అయితే ఈ పంట పొలాలకు వెళ్లాలంటే రహదారి అధ్వానంగా ఉండడంతో పాటు వర్షం వస్తే కనీసం పంట పొలాల్లో పండిన పంటను మార్కెట్‌కు తరలించాలన్నా వ్యాపారస్థులు ముందుకు రాక వాహనాలు రావాలంటే తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని అందువల్ల పంట పొలాల్లోనే పండించిన పంట కొన్ని సార్లు పాడై పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డున నడవాలన్నా, ద్విచక్రవాహనదారులు, లారీలు వెళ్లాలంటే పొలాల్లోకి వెళ్లిన తరువాత తిరిగి రావడం కష్టం మారింది. లారీలు అక్కడే బురదలో కూరుకుపోయి గంటల తరబడి శ్రమించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. అలాగే వేసవి కాలంలో రోడ్డుపై వెళ్లాలంటే వాహనాలు వెళ్లిన తరువాత 10, 20 నిమిషాల తరువాత దుమ్ము కాలుష్యం ఎక్కువై రోడ్డుపై ప్రయాణించాలంటే తల ప్రాణం తోకకొస్తోందని వవాపోతున్నారు. మారుమూల ప్రాంతాలు సైం అగ్రవర్ణాల రైతులకు మెటల్ రోడ్డు, తారు రోడ్డు, సీసీ రోడ్లు వేశారని మండలానికి కూత వేటు దూరంలో ఉన్న జీవీ పురం దళిత రైతులకు కనీసం మట్టితో కూడిన కంకర రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదని విమర్శిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా దళితుల గ్రామల అభివృద్ధికి కోట్లు ఖర్చు చేస్తున్నామని పాలకులు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప అవి అర్హులకు అందని ద్రాక్షే అని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు చొరవ చూపి దళిత రైతులకు పంట పొలాలకు వెళ్లే దారిలో మట్టితో కూడిన కంకర రోడ్డు అయినా నిర్మించి మరమ్మతులు చేపట్టాలని దళిత రైతులు కోరుతున్నారు.



రహదారికి నోచుకొని దుస్థితి

## ఎర్రచందనం అక్రమ రవాణాపై పోలీసుల దాడులు

### - ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్
### - 11 దుంగలు, ఒక స్కార్పియో, 5 సెల్‌ఫోన్లు, 2 గొడ్డెళ్లు
### - ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం
### - ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:

నగరంలోని చిన్నచౌకు పరిధిలో గల వాటర్ గండి శివాలయంలో వెనక ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్‌తో పాటు నలుగురు కూలీలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు వారి వద్ద నుంచి 11 దుంగలు, ఒక స్కార్పియో, 5 సెల్‌ఫోన్లు, 2 గొడ్డెళ్లు, ఒక ఇనుప రంపం స్వాధీనం చేసుకున్నామన్నారు. స్థానిక పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ వివరాలు వెల్లడించారు. రాబడిన సమాచారం మేరకు తన ఆదేశాలతో ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషణం, చిన్నచౌకు సీఐ శ్రీరాం శ్రీనివాస్ వారి సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున చిన్నచౌకు పరిధిలోని వాటర్ గండి శివాలయం వెనుక వైపున గల మట్టి రోడ్డులో కొంత మంది స్మగ్లర్లు ఉన్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాకు చెందిన రజనీకాంత్ అలియాస్ షన్ముగం, అరూర్ తాలూకాకు చెందిన రవి, ఏర్కాడ్‌కు చెందిన రమేష్, సమ్మస్‌ఫడ్ గ్రామానికి చెందిన పళనిమురుగన్, కల్లకుర్చి గ్రామానికి చెందిన గణేష్ అనే ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. వీరిలో షన్ముగం అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ అని ఇతనిపై గతంలో పీడీ యాక్ట్, పలు కేసులు నమోదయ్యాయన్నారు. స్మగ్లర్, కూలీలను అరెస్టు చేసిన డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించడంతో పాటు వారికి రివార్డులు కూడా అందజేస్తామన్నారు.

## గృహనిర్మాణ లక్ష్యాన్ని నిర్ధిష్ట ప్రణాళికతో పురోగతి సాధించాలి

### జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయండి
### అధికారులకు కలెక్టర్ విజయ్‌రామరాజు ఆదేశాలు





కడప, మార్చి 20 ప్రభాతవార్త :

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద అన్ని లేఔట్లలో మౌలిక వసతులు కల్పించి, గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని.. కలెక్టర్ వి.విజయ్ రామ రాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి.. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, హౌసింగ్ పి.డి. కృష్ణయ్యల తో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి,మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, అభివృద్ధి పనులు పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివి, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్తశుద్దితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్.డి.ఓ లు ధర్మ చంద్రా రెడ్డి,వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

## సైబర్ క్రైం ఆఫీసు నందు అన్ని వేళలా అందుబాటులో సిబ్బంది

### - జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైం అండ్ టెక్నికల్ అనాలసిస్ యూనిట్ ఆఫీస్ నందు సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటారని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో సైబర్ క్రైం యూనిట్ ఆఫీస్‌ను ఎస్పీ హర్షవర్ధన రాజు ప్రారంభించారు. జిల్లాలో సైబర్ నేరగాల నుంచి ఎలాంటి ఆపద వచ్చినా ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే స్పందన ఈచలానా సైబర్ క్రైం రిపోర్ ్ట మీసేవ పోర్టల్ పాసో ్పర్ట్ సేవ కేసు స్టేటస్ చెకింగ్ మరి ఇతర సేవలు కూడా అందు బాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎని ్నకల్లో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించిన పోలీసు యంత్రాంగాన్ని, అలాగే నారా లోకేష్‌బాబు పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పనితీరు పట్ల ఆయన అభినందనలు తెలిపారు. సమావేశంలో బాగా పనిచేసిన పోలీసులకు రివార్డులు

## పంటలు నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలి



దెబ్బతిన్న పంటలను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున ్న జిల్లా కలెక్టరు విజయరామరాజు

వేంపల్లె, మార్చి 20, ప్రభాతవార్త :

అకాలవర్షం, ఈదురుగాలులతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టరు విజయరామరాజు తెలిపారు. సోమవారం వేంపల్లె, వీరపునాయునిపల్లె మండలాల్లో దెబ్బతిన్న అరటి, తమలపాకు తోటలను జిల్లా జాయింట్ కలెక్టరు సీఎం సాయికాంత్‌వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సుభాషిణి, పులివెందుల ఆర్డీవో వెంకటేష్‌తో కలిసి కలెక్టరు పరిశీలించారు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పంటనష్టం గురించి రైతులతో మాట్లాడి నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని చెప్పారు. నువ్వులు, పొద్దుతిరుగుడు, నిమ్మ, చీనీ, బొప్పాయి, మునగ పంటలు దెబ్బతిన్నాయని ఎక్కువ శాతం అరటి, మామిడి, తమలపాకు తోటలకు పెద్దస్థాయిలో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేంపల్లె పట్టణంలో 80శాతం బలిజ కులస్థులు తమలపాకు తోటలపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఒక ఎకరా సాగుకు రూ.1.50లక్షలు ఖరు ్చ చేయాల్సి వస్తోందని కలెక్టరు ముందు తమలపాకు రైతులు వాపోయారు. పంటచేతికి వచ్చే సమయంలో నేలమట్టం కావడంతో దిక్కుతోని స్థితిలో ఉన్నామని తెలిపారు. అందుకు స్పందించిన కలెక్టరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్, హార్టికల్చర్ అధికారి రెడ్డెయ్య, ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

### - జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎమ్మెల్యే



పెండ్లిమర్రి, మార్చి 20, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం గ్రామ పంచాయతీలో ఇటీవల వల కురిసిన భారీ వర్షాలు గాలులతో భారీగా పంట నష్టం వాటిల్లింది. సోమవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు పర్యటించి పంట నష్టాన్ని అంచనావేశారు. అరటి, నిమ్మ, నూగు, వరి తదితర పంటలను పరిశీలించి నివేదికలు ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ న్యాయం చేస్తామని ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జేడీ నాగేశ్వరరావు, ఏడీ నరసింహారెడ్డి, ఏవో బ్లెస్సీ ఏఈవో గంగాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిన గృహం

### - 5 లక్షల ఆస్తి నష్టం



చిన్నమండెం, మార్చి 20ప్రభాతవార్త:

మండలంలోని చాకిబండ గ్రామ కస్పాలో చావడి బజారులో సోమవారం విద్యుత్ సర్క్యూట్‌తో గృహం అగ్నికి ఆహుతైంది. ఈ సంఘటనలో రూ.5 లక్షలు సామాగ్రి కాలిపోయినట్లు బాధితుడు శంకరయ్య తెలిపారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇంటిలో 4 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. తన భార్య పక్కింటికి వెళ్లిన సమయంలో ఇంటిలో అగ్నిప్రమాదం సంభవించి బాబు భయపడి బయటకు వచ్చాడు. అప్పటికే ఇంటిలో పూర్తిగా మంటలు లేచి అన్ని కాలిపోయాయి. లోపల నుండి పొగలు రావడంతో స్థానికులు మంటలు ఆర్పారు. వీరు ఇంటిలో మెడికల్ షాప్, క్లినిక్ నిర్వహిస్తున్నారు. ఎలా జరిగిందో ఇంటిలోని సామాగ్రి మొత్తం కాలిపోయింది. ఈ సంఘటనలో బీరువాతో పాటు 4 తులాల బంగారు, రూ.90 వేలు నగదు, టి.వి. మందులు, క్లినిక్ సామాగ్రి, బట్టలు, వంట సామా గ్రి కాలి బూడదయ్యాయి. దీంతో బాధితుడు ఆవేదనతో తనకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. సంఘటనా స్థలాన్ని వీఆర్వో షేక్ షావలి పరిశీలించి తహశీల్దార్‌కు రిపోర్ ్ట ఇచ్చినట్లు తెలిపారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

### - స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్



కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్య లు తీసుకోవాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్ స్పందనకార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నడవలేని అనారోగ్యంతో ఉన్న ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఎస్పీ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఫిర్యాదుదారులు హర్షం వ్యక్తం చేశారు.

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్ట్

### - రూ.53లక్షలు విలువైన 3 చిన్న వజ్రాలు, విలువైన ఎల్లో సఫైర్ వజ్రం స్వాధీనం
### - విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్





కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:

రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో వజ్రజాలు దొంగలించిన కేసులో సోమవారం గోవాకు చెందిన అంతర్ రాష్ట్ర దొంగ ఇస్మాయిల్‌ను అరెస్టు చేసినట్లు కడప జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. పోలీసు పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020లో కడప నగరంలోని అల్మాస్‌పేటకు చెందిన ఖాదర్‌బాషాను వజ్రాలు అమ్మిస్తానని చెప్పి లాడ్జిలో బంధించి అతని వద్ద నుంచి ఇస్మాయిల్ వజ్రాలను దోచుకెళ్లాడని ఆ కేసులో దుండగుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇతని వద్ద నుంచి రూ.53లక్షలు విలువైన 3 చిన్న వజ్రాలు, విలువైన ఎల్లో సఫైర్ వజ్రం స్వాధీనం చేసుకోడం జరిగిందన్నారు. గతంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు తాజాగా తాజాగా మరొకరిని అరెస్టు చేశామన్నారు. కేసు చేధించి దోచుకున్న రూ.60లక్షలు విలువైన వజ్రాలను స్వాధీనం చేసుకున్న అదనపు ఎస్పీ తుషార్ దూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ బి.వెంకటశివారెడ్డి, రిమ్స్ సీఐ రామచంద్ర, ఎస్సై ప్రతాప్‌రెడ్డి, సిబ్బందిని అభినందించి వారికి నగదు రివార్డులు కూడా అందజేస్తున్నట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## ఆహారంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు

### ఏపి ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి



బ్రహ్మంగారి మఠం, మార్చి 20 ప్రభాతవార్త :

విద్యార్థుల ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డా॥ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. పాఠశాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయప్రతాప్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థుల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విషయంలో ఎంతో ప్రతిష్మాత్మకంగా వారి బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని, వారికి ఆహారం విషయంలో నాణ్యత లోపించి నాసిరకంగా చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులు బాగా చదివి స్వశక్తితో రాణించాలని, మంచి ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరాలంటే కష్టపడి చదవడం కాదు, ఇష్టపడి చదివితేనే మంచి లక్ష్యాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా ఫుడ్ కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 155235 లేదా 9490551117 నెంబర్లకు వాట్సాప్ చేస్తే సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆ సమస్య పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా మల్లేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి అక్కడి స్థితిగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన ఖాజీపేట ఐటిడిపి మండలాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి



ఖాజీపేట, మార్చి 20 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నిర్వహిస్తున్న పాద యాత్రలో ఖాజీపేట ఐటిడీపీ మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి సోమ వారం పాల్గొన్నారు. కదిరి నియోజకవర్గంలో జోగోన్న పేట వద్ద కొనసా గుతున్న లోకేష్ పాదయాత్ర 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దారి పొడుగునా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఖాజీపేట తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రంపాటి హరినాధ్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, గుర్రంపాటి శివారెడ్డి ,కలిసి మల్లికార్జున్ రెడ్డి సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం అనంతరం లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధృవీకరణ పత్రం చూపిస్తున్న ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు.-ప్రొద్దుటూరు, ప్రభాతవార్త.

## పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త.

పోరెడ్డి సుజాత ఫౌండేషన్ అధినేత పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పోరెడ్డి సుజాత జయంతి సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం సబ్ రిజిష్టర్ కార్యాలయం సమీపంలో ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూతన సతీమణి పోరెడ్డి సుజాత జ్ఞాపకా ర్థం పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ను స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిన్నారు. ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగా పోరెడ్డి సుజాత జయంతి సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రతి నెల 24వ తేదీన పట్టణంలో ఏదో ఒకచోట అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిత్యం కొనసాగించాలన్న ఉద్దేశం తో ప్రతినెల పెంచుకుంటూ నెలకు రెండు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడా నికి విచ్చేసి అభినందించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి , సౌరి సుభాష్ రెడ్డి కౌన్సిలర్ కమాల్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యేలపై వైసిపి ఎమ్మెల్యేల దాడి అమానుషం

**టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్**



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త.

రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో టిడిపి ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మె ల్యేలు చేసిన దాడి అమానుషమని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు సోమవారం జరిగిన అష్టోత్తరాల సమయంలో ప్రజా హక్కులను భంగం కలిగించే జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకొని టిడిపి ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో విచక్షణ కోల్పోయిన వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు అయిన అంబటి రాంబాబు నానా దుర్భాషలాడుతూ దాడిని ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బాల వీరేంజనేయ స్వామి మీద దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు వైసిపి అరాచక పాలన గమని స్తున్నారని రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దేవాంగ సాధికార కమి టీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిన నాగ సుబ్బరాయుడు ఎస్సీ సెల్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ నందమూరి యువసేన సమితి అధ్య క్షులు గోమేదికం సుదర్శన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు శివాలయంలో పంచాంగ శ్రవణము

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త.

పట్టణ నడిబొడ్డుగా వెలసిన శ్రీ అగస్తీశ్వరాలయం ఆవరణలో 22 వ తేదీ బుధవారం నాలుగున్నర గంటలకు నంది అవార్డు గ్రహీత శ్రీ ఎడవల్లి భాగవతార్ చే "భూకైలాస్ హరికథ కాలక్షేపం", సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ మాడుగుల నాగేంద్ర శర్మ గారిచే "పంచాంగ శ్రవణము" జరుపు చున్నట్లు ఆలయ కార్యనిర్వాహాధికారి శంకర బాలాజీ ప్రకటనలో తెలిపారు.

## దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



జమ్మలమడుగు, మార్చి 20, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని ఆరవేటిపల్లె మరియు చింతకుంట గ్రామాల్లో దెబ్బతిన్న వ్యవసాయ మరియు ఉద్యాన పంటలను స్థానిక మాజీ ఎంపీపీ ముని రాజారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఏడీఏ వెంకటయ్య మరియు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి కలిసి సోమవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సర్వే నంబర్ల వారీగా పరిశీలించి పంట నష్టం అంచనా వేస్తున్నామని తెలిపారు. జాబితా తయారు చేసి ఉన్నతాధికారు లకు పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతు వివరాలను సేకరించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ముమ్మరంగా పని చేస్తున్నారని తెలిపారు. పెద్దముడియం , పాలూరు, సుద్దపల్లె గ్రామాల్లో పంట దెబ్బతిన్న మొక్కజొన్న, కుసుమ, వమినుము, నువ్వులు, మిరప పంటలను పరిశీలించి మొత్తం మం డలంలో 620 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు గుర్తించామని ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీదర్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకుడు శ్రీనివాసులు నాయుడు, ఆర్బీకే సిబ్బంది రామసుందర్‌రెడ్డి, వెంకట రమణ, గ్రామ వీఆర్వోలు తేజస్విని, జయరామయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిఎండి నజీర్ అహ్మద్**



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త.

కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాల అసమర్ధ పాలనను ప్రజలకు వివరిస్తూ చెయ్యి చెయ్యి కలుపుదాం రాహుల్ గాంధీని బలపరుద్దాం అనే నినాదాలతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో స్థానిక 25వ వార్డులోని శాంతకుమారి వీధిలో ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఎండి నజీర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి నాలుగు సంవత్సరాల పాలనలో ప్రజా సంక్షేమంలో విఫ లం చెందిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి అనేకమైన ప్రజా సమస్యలు తెలుసుకుని తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు దేశంలో రాష్ట్రంలో సుపరి పాలన అందించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాహుల్ గాంధీ ప్రధాని అయిన నాటినుండి ప్రజా రంజక పాలన అందిస్తారని ప్రజలకు వివరిస్తూ ముందుకె ళ్లారు. ప్రజా సంక్షేమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిలాని భాష ప్రొద్దుటూరు సమన్వయకర్తలు విజయభాస్కర్ లాజం సైమన్ భాస్కర్ రామాంజనేయులు విజయకుమార్ ఖాజాపూర్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక అణచివేయడమే ప్రభుత్వ అక్రమ అరెస్టులు



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1 ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టి న చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వం పోలీసులతో ఎక్కడిక క్కడ ముందస్తు అరెస్టులకు పాల్పడడం ప్రజా గొంతుకను అణిచి వేయ డమేనని సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సోమవారం సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ అక్రమ అరెస్టులపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్య వర్గ సభ్యులు రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజా సమ స్యలపై మూడున్నర ఏళ్లలో ఎక్కడ స్పందించిన దాఖలాలు లేవన్నారు. జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చి ప్రజా సమస్యలపై పోరాటాలకు అనుమతులు తీసుకోవాల్సిందేనని బ్రిటిష్ కాలం నాటి జీవోను తేవడంతో సిపిఐ నేతృత్వం లో రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్షం చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చింన్నా రు. భయాందోళనకు గురైన ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో ప్రజా గొం తుకులను అణిచివేతకు పాల్పడుతుందన్నారు. మంత్రి రజిని గత అసెంబ్లీ సమావేశాల్లో 350 పడకల ఆసుపత్రులకు ఐదు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడు దల చేసిందని 2022 నాటికి జిల్లా ఆసుపత్రుల అభివృద్ధి పూర్తి చేస్తామని చెప్పి తిరిగి అదే పాఠాన్ని అసెంబ్లీలో వల్లె వేస్తున్నదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెప్పడంలో గోబెల్‌ను మించిపోయారన్నారు పొద్దుటూరు 350 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాడర్ స్ట్రెంత్ ఎందుకు కుదిస్తున్నా రని ప్రశ్నించారు. వైద్య సేవలు మెరుగుపరచాలని చలో అసెంబ్లీ కార్యక్రమా నికి వెళ్లి ప్రజల గొంతులు వినిపిద్దామని సిపిఐ నాయకులు కార్యకర్తలు చలో విజయవాడకు బయలుదేరుతుంటే ముందస్తు అరెస్టులతో కార్యక్రమాన్ని బంధం చేస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్సీ ఫలితాలు చూసిన ముఖ్యమంత్రి జగన్ బుద్ధి తెచ్చుకొని ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బషీర్ ఉన్నిసా , ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ సిపిఐ పట్టణ నాయకులు దేవరశెట్టి నరసింహ, ఏసోబు, మద్దిలేటి, చంద్రశేఖర్, హరి, దౌలా, సుధాకర్, ప్రతాప్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పురోగతిపై జాతీయ సమావేశం



కడప, మార్చి 20 ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సిఎస్సి విభాగం వారి ఆధ్వర్యంలో కంప్యూటర్ ఇంజనీరింగ్ పురోగతిపై ఒక రోజు "అడ్వాన్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్అండ్ ఇంజనీరింగ్" అనే అంశంపై జాతీ యస్థాయి కాన్ఫరెన్స్ ఆన్లైన్ విధానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆన్లైన్లో హాజరైన ఆచార్యులు డాక్టర్ సి. నాగరాజు, యోగి వేమన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (ప్రొద్దుటూరు) మాట్లాడుతూ కాన్ఫరెన్స్ యొక్క ముఖ్యమైన అంశం మిషన్ లెర్నింగ్, అల్గారిథమ్స్, ప్రస్తుతం గ్లోబల్ లెవెల్‌లో తాజా సంచలనం కలిగిస్తుందని, తద్వారా భవిష్యత్తులో స్వీయ అభ్యాసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోట్ దర్శనాలను కల్పించి ప్రజాదరణ పొందగలదని, వివిధ పరిశ్రమలలో ఎంతో ప్రాధాన్యం, సంవత్సరాల క్రితం అసాధ్యంగా ఉండే పలు సమస్యలను, సాంకేతికంగా విజయాలను సులువు మార్గాన సుగుమం చేస్తుందని, ఆధునిక మానవుని జీవనశైలికి మద్దతు ఇచ్చే పురోగతి ఆవిష్కరణలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వి. లోకేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు రియాజ్ భాను, వెంకట శివారెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అరెస్టులు అన్యాయం



బద్వేలు అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి స్కీం వర్కర్లకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని స్కీం వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర రాజధాని విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నా సందర్భంగా విచక్షణా రహితంగా పోలీసులు చేసిన అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు, యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి హుస్సేనమ్మ లు సంయుక్తంగా మాట్లాడుతూ కనీస వేతనాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేలు ప్రాజెక్టు కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. . అరెస్ట్ అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ, సీఐటీయు రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింహరావు, నాయకులు బాబురావు, రాష్ట్ర కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, ధనలక్ష్మీలు ఉన్నారని, అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఉంచడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్‌లతో చర్చించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, జిల్లా కమిటీ సభ్యులు ఓబులేసు మరియు అంగన్వాడీ వర్కర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సిగ్గుచేటు



కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపొందిన సందర్భంగా రాయలసీమ నియోజ కవర్గ ఇన్‌ఛార్జిలు, పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమా వేశానికి బయలుదేరిన కడప నగర ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబును, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా ఉపాధ్యక్షులు భరత్ కుమార్, 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, 22వ డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివా సులు, రెడ్డయ్య యాదవ్, జాఫర్ తదితరులను పోలీసులు అక్రమంగా రాళ్లపల్లి టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకొని పాములూరు పోలీసు స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమని, ఇది ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని తెదేపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం

**ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసిన నర్రెడ్డి తులసిరెడ్డి**



కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త:

అకాల వర్షాలతో అపార నష్టం జరిగిందని వడగండ్ల వానతో రైతుల కు కడగండ్లు మిగిలాయని రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నా రు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లె, వి.ఎన్.పల్లె, చక్రాయపేట, పెండ్లిమర్రి, లింగాల, ముద్దనూరు, చాపాడు తదితర జిల్లా వ్యా ప్తంగా అనేక గ్రామాల్లో అరటి, మామిడి, చీనీ, బొప్పాయి, మునగ, ఉల్లి, మిర ప, టమోటా, బీర, బెండ, వరి, మొక్కజొన్న, కలింగర, దోస తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం నా మ మాత్రంగా ఎన్యుమరేషన్ చేస్తుండడం దురదృష్టకరమన్నారు. సీఎం సొంత జిల్లాలో అపార నష్టం వాటిల్లింది. రాష్ట్ర సమాచారశాఖామంత్రి వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ నంద్యాల కర్నూలు, ఎన్టీఆర్, మన్యం, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే నష్టం జరిగినట్లు చెప్పడం శోచనీయమన్నారు. జిల్లాలో దాదాపు రూ.50 కోట్ల మేర పంట నష్టం జరగగా కేవలం రూ.2.14 కోట్లు మాత్రమే నష్టం జరిగిందని జిల్లా అధికార యంత్రాంగం నివేదిక ఇవ్వడం దారుణమన్నారు. ఈ విషయమై సంబంధిత ఏడీతో ఫోన్‌లో మాట్లాడి వివరించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ప్రధా న కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, సూర్యుడు, కనతల ప్రసాద్, ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి ఎన్నిక పట్టభద్రుల ఓటర్ల గెలుపు



జమ్మలమడుగు, మార్చి 20, ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ గా భూమిరెడ్డి రామగోపా ల్‌రెడ్డి ఎన్నిక నిజంగా ఓటర్ల విజయమని మాజీ ఎమ్మెల్సీ మరియు టీడీపీ సీనియర్ నేత దేవగుడి నారా యణరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లా డుతూ ముందుగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. గతం లో జరిగిన ఎన్నో ఎన్నికలలో ఈ విధంగా పట్టభద్రులు ఓటు వేయడానికి రాలే దు. జమ్మలమడుగులో దాదాపు 76% మంది ఓటర్లు హాజరుకావడం విశేషమ న్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతను చాలా ఉన్నతంగా ఓటు రూపంలో చూపించా రన్నారు. భూమిరెడ్డి గెలుపులో జమ్మలమడుగు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారన్నారు. భూపేష్‌రెడ్డి మాటకు విలువ ఇచ్చి ప్రతి ఒక్క కార్యకర్త ఓటర్ల జాబితా చేతపట్టుకొని ఒకటికి రెండు సార్లు తిరిగి ఓటు వేయించడంలో వారి కృషి గొప్పదన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ జెండా జమ్మలమడుగులో, రాష్ట్రంలో ఎగిరేలా ప్రతి ఓటరు కృషి చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, అలీ, శ్రీనివాసులురెడ్డి, భూసిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యానికి సంకెళ్లు వేస్తే ప్రజలు తిరగబడతారు

**- జీవో 1 రద్దు చేసే వరకు పోరాటం ఆగదు**
**- సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్**



జమ్మలమడుగు, మార్చి 20, ప్రభాతవార్త:

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పౌర హక్కులకు భంగం కలిగించే విధంగా రాజ్యాంగ హక్కులను కాలరాస్తే పుట్టగతులుండవని ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తే ప్రజలు తిరగబడతారని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని హె చ్చరించారు. స్థానిక జమ్మలమడుగులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో నంబరు 1కి వ్యతిరేకంగా నిరస న కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు 151 స్థానాలు వైసీపీకి కట్టబెడితే సివిల్ సర్వీసెస్ ఐఏఎస్ అధికారుల సేవలు సలహాలు ఉపయోగించి పరిపాలన చేయకుండా వం దల మందిని సలహాదారులుగా నియమించుకొని పరిపాలన నాశనం చేశార న్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ప్రజలను తీవ్ర అసంతృప్తిలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జీవో నంబరు 1ని రద్దు చేయకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దండు రవి, లాల్‌బాషా, విజయ్, నాగేంద్ర, బెన్నీ సుధాకర్, బాషా, గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో వైకాపాకు నోట మాట రావడం లేదు

**టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు**



కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త:

సీఎం జగన్‌కు 175 సీట్లు వస్తాయని, 30 సంవత్సరాల పాటు నేనే సీఎంని అని ప్రగల్భాలు పలికిన వైకాపా నేతలు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటమితో మాటలు రావడం లేదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఎన్నికల మెజార్టీని రద్దు పరచాలని కౌంటింగ్ హాల్లో అల్లరి మూకలతో నానా భీబత్సం సృష్టించడం వందలాది మంది పోలీసులకు పహారా పెట్టి తెదేపా నాయకులను భయభ్రాంతులకు గురి చేశారని చివరకు ఎన్నికల ఫలితాలు డిక్లరేషన్ ఫారాన్ని కూడా అడ్డుకొన్నారని తెదేపా ప్రజల తీర్పు ఈ కుటిల రాజకీయాలు ఏమీ చేయలేకపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రెహమాన్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లిలో దళిత ఎమ్మెల్యేపై దాడి అమానుషం : మందా శ్రీను

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే డోలా స్వామిపై దాడిచేయడం అమానుషమని తెలుగుదేశంపార్టీ ఎస్సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు పేర్కొన్నారు. దళిత ఎమ్మెల్యేపై దాడికి నిరసనగా సోమవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. నిండు సభలో దళిత ఎమ్మెల్యేపై దాడికి దిగడం వైకాపా దౌర్జ న్యకాండకు నిదర్శనమన్నారు. శాసనమండలి ఎన్నికల్లో ఓటమితో అధికారపక్ష నేతలకు పిచ్చి పరాకా ష్టకు చేరిందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలోనే ప్రజాస్వామ్యం కూనీ అయ్యిందని విమర్శించారు. ఎమ్మె ల్యే డోలా స్వామికి వైకాపా నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మానవ జన్మ ఉన్నతమైనది : రచనానంద చైతన్య



చాపాడు, మార్చి 20 ప్రభాతవార్త :

సమస్త జీవరాశులలో మానవ జన్మ ఉన్నతమైనదని చిన్మయా మిషన్. రచనా నంద చైతన్య తెలిపారు. సోమవారం అల్లా డుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఆవ రణము నందు ఆర్యవైశ్య కళ్యాణ మం డపం యందు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు దొంతు సుబ్రహ్మణ్యం ఆధ్వ ర్యంలో సామవేద. శిఖామణి. బిరుదాంకితులు. స్వర్ణ కంకణ ధార, వెనుతు ర్ల నరేంద్ర శర్మకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రచనానంద హాజరై ప్రసంగించారు. భూ ప్రపం చంలోని ఎనభై నాలుగు లక్షల సమస్త జీవరాసులలో మానవ జన్మ ఉన్నత మైనదని తెలియజేశారు. ఓంకార ధ్వని నుండి ఉద్భవించినవ,వేదాలు అన్నారు. 12 సంవత్సరాలు వేద విద్యలో అభ్యసించి సమాజ శ్రేయస్సుకు ఉపయుక్తం కానున్న సామవేద పండితులునరేంద్ర శర్మ స్వర్ణ కంకణ ధారణ సన్మానం జరగడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నరేంద్ర శర్మ గురువు బ్రహ్మశ్రీ సత్యమూర్తి , తెలుగు పండిట్ మూల సాంబశివారెడ్డి. మూలే రామ ముని రెడ్డి. ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. శ్రీనివాసులు. సర్పంచ్ గోసుల కిషోర్ కుమార్ రెడ్డి. చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి సుబ్బ రాయుడు . ఆలయ అర్చకులు సిబ్బంది . పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సత్కరించారు.

## స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

**- మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి**



బద్వేలు అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

బద్వేలు పురపాలక సంఘం పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డులు ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యక్తిగత స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, మురుగు నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకునే పద్ధతులు, చెత్తతో కళాకృతుల తయారీ, చెత్తతో సంపద తయారీ, పొడి చెత్తను వినూత్న రీతిలో వినియోగించడం, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, తడి చెత్త వినియోగంతో కంపోస్ట్ తయారీ మొదలగు విభాగాలలో వీటిని అందజేస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు ఈ నెల 24వ తేదీ లోగా బద్వేలు పురపాలక కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మునికుమార్, డిఈ సుమన్ రెడ్డి, పలువురు సచివాలయ సిబ్బంది, మున్సిపల్

## బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను జయప్రదం చేయాలి

**- బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివా రెడ్డి**



బద్వేలు అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త :

ఈ నెల 22వ తారీఖున బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో జరగబోవు ఉగాది పండుగ వేడుకలను జయప్రదం చేయాలని బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివా రెడ్డి, ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభూ ప్రసాద్, సి.వి.నాగే శ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన సమావే శంలో వారు మాట్లాడుతూ బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బుధవారం ఉగాది పండుగ వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సంగీత, సాహిత్య, సామాజిక కళా సేవలో 26 సంవత్సరాలు పూర్తి చేసుకొని 27వ వసంతంలోకి అడుగు పెడుతున్న శ్రీ బద్దెన కళాపీఠం, బద్వేలు వారు శ్రీ శోభకృత్ నామ సంవత్సర వేడుకలకు జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఆర్‌టిఐ కమీషనర్ కాకర్ల చెన్నారెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకట రమణ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి, విశిష్ఠ అతిథులుగా ఎమ్మెల్యే డా॥ సుధ, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. ఉగాది పురస్కారాలలో భాగంగా సాహిత్యం విభాగంలో పుత్తా పుల్లారెడ్డికి, సంగీతం విభాగంలో కొత్తపి కొండయ్యకు, సామాజిక సేవా విభా గంలో పాపిజెన్ని రామకృష్ణా రెడ్డిలకు అందజేస్తున్నట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి గత సంవత్సరం చదివిన పేద విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదు బహుమతులు ఇవ్వడంత పాటు పంచాంగ శ్రవణం బ్రహ్మశ్రీ కనుమల్ల సత్యనారాయణ శర్మ వేద ఆశీర్వచనం, నరేంద్ర శర్మతో చేపట్టడం జరుగుతుందని, ఉగాది పండుగ వేడుకలలో బద్వేలు ప్రాంత ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.

## 28న వైఎస్ఆర్ టీయూసీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



కడప కార్పొరేషన్, మార్చి 20, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ టీయూసీ యూనియన్ బలోపేతానికి పాటుపడతానని టీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీఎస్.రసూల్, జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, నగర అధ్యక్షులు ఏ1 నాగరాజు అన్నారు. ఈనెల 28వ తేదీన వైకాపా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగిన యూనియన్ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్క ఆర్పీలు పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం కడప కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్పీ యూనియన్ కార్మికులకు జీతాల విషయంలో యూనియన్ చేసిన కృషి అభినందనీయమన్నారు. అలాగే పార్టీ అభివృద్ధికి, యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. యూనియన్ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్పీ అధ్యక్షురాలు మరియలు, వైఎస్ఆర్‌టీయూసీ నాయకులు నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విజయోత్సవ సంబరాలు



చాపాడు, మార్చి 20 ప్రభాతవార్త :

మండలంలోని ఖాదర్ పల్లి గ్రామంలో టిడిపి కువైట్ ఎన్నారై ప్రతి నిధి. అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో విజ యోత్సవ సంబరాలు ఘనంగా నిర్వ హించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులఖండ విజయం పట్ల కేకు కట్ చేసి. భారీ ఎత్తున బాణసంచా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయబ్ రసూల్. మహబూబ్ బాషా. పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అద్దెకు భవనము కావలెను**

రాజంపేటలోని రిజిస్ట్రేషన్లు & స్టాంపుల శాఖ యొక్క సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి రాజంపేట పరిసరాలలో 2000 చ॥అ॥ గల R.C.C. భవనం అద్దెకు కావలెను. ప్రస్తుతం ప్రభుత్వ G.O. ప్రకారం అద్దె చెల్లించబడు తుంది. ఆసక్తి గల వారు సంప్రదించండి

**సబ్‌రిజిస్ట్రార్,** రాజంపేట, అన్నమయ్య జిల్లా
సెల్ : 7093921618

## స్పందనా సమస్యలు సత్వరం పరిష్కారం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :




స్పందనాలో వచ్చే సమస్యలను సత్వరం పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనా కార్యక్రమానికి ఛైర్‌పర్సన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్పందనాలో ప్రజలు విన్నవించిన సమస్యలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై విన్నవించేటప్పుడు ఆదారాలతో విన్నవిస్తే ఆ సమస్యలను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు లాంటి సమస్యలను సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు మున్సిపల్ ఆస్తిపన్నులకు సంబంధించి సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. పాత బకాయిలు వారు వడ్డీమాఫీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, డిఈ శిరీష, ఏఈ స్నేహప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించండి

సబ్‌కలెక్టర్ ఎంఎస్.మురళి

మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :



స్పందనాలో ప్రజలు విన్నవించే సమస్యలు ఆధారాలతో కూడిన సమస్యలను మాత్రమే అర్జీల రూపంలో విన్నవించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని 11మండలాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై స్పందనలో విన్నవించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను ఆయా మండలాల పరిధిలోని తహశీల్దార్ల దృష్టికి తీసుకెళ్ళి సకాలంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్నాల పథకాలకు సంబంధించి విన్నవించే సమస్యలపై అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి విచారణ జరిపి గడువులోపు పరిష్కరిస్తామన్నారు. ప్రతిసోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విన్నవించారు. స్పందనా కార్యక్రమానికి డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

## రాహుల్‌గాంధీపై వేధింపులు సరికాదు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీపై వేధింపులు సరికాదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్‌జోడి యాత్రలో భాగంగా ప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంలో ఎలాంటి తప్పిదాలు లేవన్నారు. దేశంలో మహిళల పట్ల జరుగుతున్న హత్యాచారాలు, దౌర్జన్యాలు గురించి ప్రస్తావించడం పట్ల బిజెపి ప్రభుత్వం ప్రజలపట్ల వ్యవహరిస్తున్న తీరు చాలా భాదాకరమని చెప్పారన్నారు. ఆ వ్యాఖ్యం చెప్పి ఇప్పటికి 48రోజులు అయ్యిందన్నారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీకి నోటీసులు పంపి వేధించడం సభబు కాదన్నారు. 2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఇది జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం నోటీసుల పేరుతో వేధించడం సభబు కాదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహబూబ్‌పీరా,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేర్వేరు కారణాలతో ఇద్దరి యువకుల ఆత్మహత్య

ఒకరు ఉరేసుకొని, మరొకరు పురుగుల మందుతాగి

మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకొన్నారు. ఇందులో ఒకరు ఉరేసుకొని మరొకరు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. తాలూకా పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలం కొళ్ళబైలు పంచాయితీ కాట్లాటపల్లెకు చెందిన ఓబుల్‌రెడ్డి కుమారుడు కిరణ్‌కుమార్‌రెడ్డి(22) పుంగనూరు రోడ్డులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో విద్యార్థి సోమవారం ఇంటిలో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. గమనించిన స్థానికులు బాధిత కుటుంబీకులకు తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయంతో జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొన్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. కాగా కిరణ్ వారం రోజులుగా కళాశాలకు వెళ్ళకపోగా తన ద్విచక్రవాహనాన్ని తాకట్టు పెట్టడంతో కుటుంబీకులు మందలించారని దాంతో ఆత్మహత్యకు చేసుకొన్నట్లు సమాచారం. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కలకడ మండలం ఎనుగొండపాలెం పంచాయితీ ఎగువతాండాకు చెందిన శంకర్‌నాయక్ కుమారుడు రెడ్డినాయక్(29) ఇంటివద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం పొలం వద్దకు వెళ్ళిన ఇతను మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన రైతులు బాధితున్ని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో మృతి చెందాడు. అయితే రెడ్డినాయక్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొన్నట్లు సమాచారం కానీ కుటుంబసభ్యులు మాత్రం ఆనారోగ్యంతో ఆత్మహత్య చేసుకొన్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కలకడ పోలీసులు చెప్పారు. కాగా యవకులు మృతితో బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకొంది.

## విద్యుదాఘాతంతో కార్మికునికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త :

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె మండలం తట్టివారిపల్లె పంచాయితీ బిఎన్‌రెడ్డికాలనీకి చెందిన మహేష్(27) భవన నిర్మాణ కార్మికుడు ఈ నేపథ్యంలో సోమవారం మదనపల్లె పట్టణంలోని ఏడిఎస్ వద్ద ఓ భవన నిర్మాణ పనులు చేస్తుండగా పైనున్న 11కేవి విద్యుత్‌తీగలు తలకు తగలడంతో షాక్‌కు గురై కిందపడిపోయాడు. కాగా ప్రమాదంలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన సహచర కార్మికులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స అందించారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరుజిల్లా పలమనేరుకు చెందిన అబ్దుల్‌రహీం(57) చత్తీస్‌ఘడ్‌లో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా వారం రోజుల క్రితం సెలవుపై స్వగ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం అబ్దుల్‌రహీం, నాదీరా(52) దంపతులు సొంత పనులపై ద్విచక్రవాహనంలో రాయచోటికి బయలుదేరారు. దారిలో గుర్రంకొండ సమీపంలో రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో దాన్ని తప్పించబోయి వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగ్రాత్రులను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరించారు. అక్కడి వైద్యులు పరీక్షించి చికిత్సలు అందించారు.

## పొగాకు ద్వారా వచ్చే నోటి క్యాన్సర్‌ను అరికట్టాలి

కలికిరి, మార్చి 21 ప్రభాతవార్తః



మండల కేంద్రంలో సోమవారం కలికిరి మహల్ పీహెచ్‌సీలో డాక్టర్ పుష్పకుమారి, కిశోర్‌కుమార్ వైద్య అధికారులు మహిజ బీతాజ్, సుభాషినిల ఆధ్వర్యంలో ప్రపంచ ఓరల్ హెల్త్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సొగాకు, గుట్కా, పాన్‌పరాగ్ లాంటివాటిని నమలడం వలన కొంతమంది నోటి క్యాన్సర్‌కు గురవుతున్నాయన్నారు. అంతేకాకుండా ప్రజలు తీసుకునే రకరకాల ఆహార పదార్థాలను తినేటప్పుడు కొన్ని చిన్న చిన్న ముక్కలు వంటి సన్నల్లో నిలిచిపోవడం వలన చిగుర్లు వాపు రావడం రక్తం రావడం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. పంటి సమస్యలు రాకుండా ఉండడానికి ప్రజలు ఆరో గార్డ్ అనే లిక్విడ్‌ను నోటిలో వేసుకుని బ్రష్షఓ బాగా పళ్లను ఉదయం సాయంత్రం వేళల్లో శు భ్రంగా చేసుకోవాలని నోటి క్యాన్సర్‌ను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలికిరి, కలకడ, మేడికుర్తి, ఎర్రగడ్డ, ఎర్రకోటపల్లె పీహెచ్‌సీల వైద్యాధికారులు, వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

రామసముద్రం, మార్చి 20 ప్రభాతవార్త:

ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 213మంది విద్యార్థులు హాజరై సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాశారు. పర్యవేక్షణాధికారులుగా ఎస్ఐ రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ మురళిలు వ్యవహరించారు. మొత్తం 220మందికి గానూ 213మంది హాజరై 7మంది గైర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త:




ప్రతి ఒక్కరూ దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ పద్మాంజలీదేవి పేర్కొన్నారు. సోమవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా వైద్యసిబ్బంది పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి ప్రారంభమై బెంగుళూరు బస్టాండుకు చేరుకొంది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మాంజలీదేవి మాట్లాడుతూ దంతాలను, నోటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దంతాలు అపరిశుభ్రంగా ఉంటే అనేక జబ్బులు వస్తాయన్నారు. అలాగే వరల్డ్ హెల్త్‌డేని పురష్కరించుకొని ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంఓ దివాకర్, వైద్యులు పాల్‌రవికుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికార పార్టీకి వ్యతిరేక పవనాలు

మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నిమ్మనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :



రాష్ట్రంలో అధికార పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నట్లు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేటతెల్లమైందని, ఇటీవల టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం ఆయన నిమ్మనపల్లె మండలంలో గ్రామంలోని ప్రతి ఇంటింటా దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి రాబోయే రోజల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని కోరారు. ఈసందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చంద్రాసింగ్ తమ అనుచరులతో టిడిపి పార్టీలోకి షాజహాన్ ఆద్వర్యంలో చేరి కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, నాయకులు ఆయన వెంట నడిచారు.

## క్షణికావేశంలో వ్యక్తి మరణానికి కారణమైన తండ్రి, కొడుకులకు జీవిత ఖైదు

### రాజంపేట 3వ అదనపు జిల్లా కోర్టులో తీర్పు

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



జీవితఖైదు పడిన తండ్రీ కొడుకులు శ్రీహరి, రఘు

రాజంపేట పట్టణం బండ్రాళ్ల వీధిలో నివాసం ఉంటూ పొరుగింటి వారితో పదే పదే ఘర్షణకు దిగుతూ ఓ రోజు ఆవేశంతో దాడిచేసి వ్యక్తి మరణానికి కారకులైన తండ్రీ, కొడుకులకు రాజంపేట 3వ అధనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ జీవితఖైదు విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహ్మద్‌నిజామ్‌జాని కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని చిన్నచావిడి వీధిలో ఉంటున్న మేడా శ్రీహరిరావు టిఫిన్‌సెంటర్ నడిపేవాడు. సమీపంలోనే పబ్బుతి బాలాజి గోబి సెంటర్ నడిపేవాడు. రెండు షాపులకు ఒకే మంచినీటి మోటారు కావడంతో గొడవ పడేవారు. చీటికి మాటికి శ్రీహరిరావు, ఆయన కుమారుడు రఘులు బాలాజీతో ఘర్షణకు దిగుతుండేవారు. ఈ క్రమంలో 19.05.2019న కుళాయి నీటికోసం మోటారు ఆన్‌చేశాడని పబ్బుతి బాలాజిని కట్టెలతో తండ్రీ కొడుకులు దాడిచేశారు. దీంతో బాలాజి మరణించాడు. దీనిపై రాజంపేట అర్బన్ పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు జీవితఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ మేరకు నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు రాజంపేట అర్బన్ సిఐ ఎస్‌వి నరసింహారావు తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యాలు కావాలా : జగన్ సుపరిపాలన కావాలా

ఎంపిపి ముద్దా

పుల్లంపేట, మార్చి 20 ప్రభాతవార్త

ప్రకృతి వైపరీత్యాలు కావాలా లేక జగన్ సుపరిపాలన కావాలో ప్రజలు, రైతులు నిర్ణయించుకోవాలని పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి(బాబుల్‌రెడ్డి) అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన 'ప్రభాత వార్త'తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరిగ్గా గెలిచినట్లు డిక్లరేషన్ సర్టిఫికెట్లు తీసుకోకముందే అకాల వర్షాలతో రైతులు నట్టేట మునిగిపోయారన్నారు. అకాల వర్షంతో పంటలు పూర్తిగా దెబ్బతిని ఉద్యానవన పంటలతో సహా కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అదే జగన్ పరిపాలనలో అంతా సుఖశాంతులతో ఈ 4 సంవత్సరాల పాటు సకాలంలో వర్షాలు పడి పంటలు సజావుగా పండి కరోనా సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతన్నలకు మేలు జరిగిందన్నారు. కరవు అనేది జగన్ పాలనలో లేదని, సకాలంలో వర్షాలు పడడంతో ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా ప్రకృతి వైపరీత్యాలు లేకుండా రైతన్నలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. ఇలాంటి సమయంలో 3 ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకొని కనీసం డిక్లరేషన్ సర్టిఫికెట్ కూడా తీసుకోకముందే ప్రకృతి వైపరీత్యంతో అకాల వర్షం వల్ల పంటనష్టం కోట్ల రూపాయల్లో రైతులకు వాటిల్లిన విషయాని ్న ప్రజలు, రైతులు గమనించి ఎవరి పరిపాలన కావాలో నిర్ణయించుకోవాలని ఆయన కోరారు.

## భవిష్యత్తు చిరుధాన్యాలతోనే పోషణ

కేవి.పల్లె, మార్చి 21 ప్రభాతవార్తః



భవిష్యత్తు చిరుధాన్యాలదే పోషణ పకోడా ప్రారంభోత్సవంలో సీడీపీఓ రాజమ్మ, ఎంపీడీఓ, ఎంఈఓ, ఏపీఎం సూపర్‌వైజర్ అంగన్‌వాడీ వర్కర్లు హాజరైనారు. అత్యంత విలువైన పోషక పదార్థాలతో చిరుధాన్యాలు రారాజు వంటివన్నీ ఐసీడీఎస్ సీడీపీఓ సి.రాజమ్మ తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు పౌష్టికాహారం ప్రధానమని ఎంఈఓ తెలియజేస్తున్నారు. ఈప్రోగ్రాం ఎంపీడీఓ ఆఫీస్ కేవి.పల్లె మండలం నందు ఎంపీడీఓ జ్యోతి ప్రభంజనం చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఈనెల 20 నుంచి ఏప్రిల్ మూడు, నాలుగు వరకు జరుగుతుందన్నారు.

## దళిత గ్రామాలలో మౌలిక వసతుల పరిష్కారం కోసం వినతి

పీలేరు, మార్చి 21 ప్రభాతవార్తః



మండలంలోని దళిత గ్రామాలలో బాలంవారిపల్లె పంచాయతీ దుబ్బ హరిజనవాడలో వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి నాయకులు ఎంపీడీఓకు వినతిప త్రం అందజేశారు. సమస ్యలు శిధిల వ్యవస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనం, వర్షపు నీటితో ముంపునకు గురవుతున్నాయి. ఎర్రగుంటపల్లె పంచాయతీ ముదుపుల వేముల వారిపల్లెలో తాగునీటి బోరు వర్షాలు వస్తే చిత్తూరు రోడ్డులో ఉన్నటు వంటి డంపింగ్‌యార్డు నుంచి కలుషిత నీరు వచ్చి ముదుపులవేముల వారిపల్లె తాగునీటి బోరుతో కలుషితం అవుతున్నాయి. జాండ్లపంచాయతీలో పెద్ద హరిజనవాడలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ, స్మశానవాటిక సమస్యలన్నీ కూడా పీలేరు మండలంలో షెడ్యూల్ ట్రైబల్, గ్రామాలలో అనేకమైన సమస్యలు ఉన్నా యని వాటిని పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు

## నోటి శుభ్రత ఆరోగ్యానికి భద్రత

డాక్టర్ పుష్ప

పీలేరు, మార్చి 21 ప్రభాతవార్తః



మనం దంతాలను కాపాడుకుంటే అవి మన ఆరోగ్యాన్ని కాపాడుతాయని ఇందులో సందేహం లేదని దంత వైద్యురాలు పుష ్ప తెలిపారు. సోమవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో అవగాహన,ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దంత సమస్య కేవలం దంతానికే కాకుండా శరీరం మొత్తం ఉనికికే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. నోరు తడి ఆరిపోవడం, పంటినొప్పి, దంతాలు రంగుమారడం చిగుళ్ల వాపు, చిగుళ్ల నుంచి రక్త స్రావాలు మొదలగు దంత సమస్యల్ని నిత్యం ప్రతి ఒక్కరు గమనిస్తూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు, సిబ ంది గ్యారంపల్లె, గర్నిమిట్ట, జిల్లేళ్లమంద, తలపుల, రేగళ్ల తదితర వైద్యాధికారులు, పర్యవేక్షకులు సీహెచ్‌ఓలు ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే చీకటిరోజు

తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, మార్చి 21 ప్రభాతవార్తః



తెదేపా సహచర ఎమ్మెల్యేలపై అధికార వైసీపీ ఎమ్మెల్యేలు దాడిచేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామయ్య దేవాలయమైన శాసనసభలోనే ఈదాడి చేయడం సిగ్గుచేటని టీడీపీ సహచర ఎమ్మెల్యేలైన డోలా, బాల వీరాంజనేయస్వామి మీద దాడిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. జీవో నెంబరు మీద తెదేపా చేస్తున్న పోరాటం అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాల నుంచి ప్రజల దష్టి మరల్చేందుకు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అటు నాలుగు దశాబ్దాలుగా శాసనసభ్యులుగా ఉన్న తెదేపా నేత బుచ్చయ్య చౌదరి మీద అసెంబ్లీ సాక్షిగా దాడిచేయడం దుర్మార్గమన్నారు. మూడు ప్రాంతాల నుంచి పట్టభద్రులు వైసీపీ పాలనకు ఛీ కొడుతూ తెదేపా బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించడం ఓర్చుకోలేని వైసీపీ తమ ఫ్యాక్షన్ మెంటాలిటీని దేవాలయం లాంటి అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై చూపించడం దుర్మార్గమని హితవు పలికారు. వైసీపీ ఫ్యాక్షన్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో పాల్పడిన దుశ్చర్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే చీకటి రోజుగా మిగిలిపోతుందని, దీని తీవ్రంగా ఖండించారు.

## విజయవంతంగా శ్రీభువన విద్యాలయం 14వ వార్షికోత్సవం

పీలేరు, మార్చి 21 ప్రభాతవార్తః



శ్రీభువన విద్యాలయం వార్షికోత్సవం స్థానికి తిరుపతిరోడ్డు మార్గంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ నందు సోమవారం శ్రీభువన విద్యాలయం 14వ వార్షికోత్సవం కార్యక్రమం సంస్థ నిర్వాహకులు ఉమారమాదేవి,ప్రిన్సిపాల్ గుణలక్ష్మీలు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లల మనుగడకు, అభివద్ధికి, ఉజ్వల బవిష్యత్తుకు విద్య ఒక్కటే కాదని, దాంతో పాటు వారి మానసిక, శారీరక వికాసానికి ఆరోగ్యకర శరీరానికి దోహదపడే నైపుణ్యాలు కూడా విద్యార్తులకు అవసరమన్నారు. తమ సంస్థ తోడ్పాటు అందస్తూ కషి చేస్తోందని చెప్పడానికి మావిద్యాసంస్థ విద్యార్తులు సాధిస్తోన్న ఉత్తమ ఫలితాలే అందుకు నిదర్శనమన్నారు. సాంస్కతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు పుణ్యభూమి నాదేశం నమో నమామి వంటి సందేశాత్మక జానపద భక్తిపాటలుకు చక్కటి నత3ఆ్యలు చేస్తూ ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## గర్నిమిట్టలో ముగిసిన గంగమ్మ జాతర

కేవి.పల్లె, మార్చి 21ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్టలో ప్రతిఏటా ఉగాదిపండుగకు ముందు జరిగే గంగజాతర భక్తులతో సందడిగా నెలకొంది. కేవి.పల్లె గర్నిమిట్ట గ్రామాలకు చెందిన గ్రామస్తులతో పాటు వారి బంధువులు గర్నిమిట్టలో భక్తులతో దుకాణాలు కిటకిటలాడాయి. ఆదివారం రాత్రి ఆసాదివారి గంగమ్మపై పాటలు పాడి భక్తులను అలరించారు. తెల్లవారుజామున అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి పొలిమేరలో అమ్మవారి విగ్రహాన్ని ఛిద్రం చేశారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరం

– సిద్ధవటం ఎస్సై తులసీ నాగప్రసాద్

సిద్ధవటం, మార్చి 20, ప్రభాతవార్త:

చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని ఎస్సై తులసీ నాగప్రసాద్ సూచించారు. మండల కేంద్రమైన సిద్ధవటం శ్రీనలంద హైస్కూలులో సోమవారం వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్ధవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రమశిక్షణను అలవరుచుకోవాలన్నారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ చదువుతో పాటుగా క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లను ఇవ్వొద్దని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన, డ్రామా ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకరయ్య, పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య, పద్మావతి, హెడ్ మినిస్ట్రేస్ ప్రసన్న, జేవీవీ కోశాధికారి షమీర్‌బాషా, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామరాజు, ఎస్‌పీబీవీడీ సభా హైస్కూలు కరస్పాండెంట్ మధుసూదన్‌రావు, అక్షర స్కూలు కరస్పాండెంట్ బాబు, ఆక్స్‌ఫర్డ్ స్కూలు కరస్పాండెంట్ మెసేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

సంబేపల్లి, మార్చి 20ప్రభాతవార్త:



సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి గ్రామం కొత్తపల్లె బిడికి చెందిన మూడే నాగయ్య నాయక్‌చేతిలో రెడ్డిమల్లు వారి పల్లెకు చెందిన వెంకటస్వామి 2016లో హత్యకు గురయ్యాడు. ఆ హత్యకు సంబంధించిముద్దాయి నాగయ్యనాయక్‌కు జీవిత ఖైదు, రూ.2000 రిమాన విధిస్తూ రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి సోమవారం తీర్పు వెలువరించారు. 2016లో శెట్టిపల్లి గ్రామం వెట్టిమల్లువారి పల్లెకు చెందిన వెంకటస్వామి కొత్తపల్లి బిడికి చెందిన మూడే నాగయ్య నాయక్ ఇరువురు మధ్య సారా విషయమై తగువపడి వెంకటస్వామిని హత్య చేయడంతో అప్పట్లో సంబేపల్లి పోలీసు స్టేషన్‌లో హత్యకేసు నమోదు చేశారు. ఈ హత్య కేసు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి. జగన్‌మోహన్‌రెడ్డి సాక్షులను విచారించి పూర్వపరాలను విచారించగా ఈ మేరకు జడ్జి తీర్పును విలువరించినట్లు తెలిపారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా దంతిక పీరయ్య

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 20ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు అయినటువంటి దంతిక పీరయ్య బిజెపి కడప జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. పీరయ్య హిందుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఆర్ఎస్ఎస్‌లో ద్వితీయ వర్ష పూర్తి చేశాడు. ఇతని సేవలను బిజెపి జిల్లా నాయకత్వం గుర్తించి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగలి శశిభూషణ్‌రెడ్డి, కడప జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉట్టిశ్రీనివాసులు చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించినటువంటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమవీర్రాజుకి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డికి, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంగలి భూషణ్‌రెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డికి, కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 20ప్రభాతవార్త:




స్థానిక అంబేద్కర్ సర్కిల్ పోరుమామిళ్ళలో సోమంఇర ఎపి అంగన్వాడీ వర్కర్ ్స అండ్ హెల్పర్ ్స అయిన తమ సమస్యలు పరి ష్కారం చేయాలంటూ శాంతియుతంగా ఛలో విజయవాడ కార్యక్రమం చేపడితే అంగన్వాడీ టీచర్లు మహిళలని చూడకుండా ఎక్కడ పడితే అక్కడ ఈ ప్రభుత్వం రోడ్లమీద, ఆర్టీసి బస్టాండ్‌ల్లో, రైల్వేస్టేషన్లలో, ఇళ్ల యందు అరెస్ట్ చేయడం దుర్మార్గమని పోరుమామిళ్ళలో ఎపి అంగన్వాడీ వర్కర్ ్స అండ్ హెల్పర్ ్స యూనియన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్య క్రమంలో పోరుమామిళ్ళ అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు జ్యోతమ్మ, రేణుకా దేవి, అంగన్వాడీ కార్యకర్తలు, రవణమ్మ, స్వాతి, లక్ష్మీ, రోసమ్మ, సుధ, ఫాతి మా, మండల నాయకులు కుసులూరు రవి, భవన నిర్మాణం మండల నాయకు లు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు కంటా శ్రీనివాసులు

## గ్రీవెన్‌సెల్ అర్జీదారులకు ఉచిత అన్నదానం

రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు ప్రతి సోమవారం వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సోమవారంతో పన్నెండవ వారానికి చేరుకుంది. వైఎస్సార్ సిపి మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్ సౌజన్యంతో ఈ సోమవారం జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు గ్రీవెన్‌సెల్ నిమిత్తం వచ్చిన అర్జీదారులు, ప్రనజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దాతల సౌజన్యంతో గ్రీవెన్‌సెల్‌రోజున జిల్లా వ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ తబ్రేజ్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల భూములపై రైతులకు పూర్తి హక్కులు

– అసెంబ్లీలో బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములకు వైఎస్సార్ సిపి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా చుక్కల భూముల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న రైతులకు సిఎం జగన్ తీపి కబురు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చుక్కల భూముల్లో సాగులో ఉన్న రైతులకు పూర్తిస్థాయి హకు ్కలు కల్పించేందుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలపడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో క్రయవిక్రయాలకు వీలులేని ఈ భూములను సదరు రైతు 12 ఏళ్ల రెవెన్యూ రికార్డు కలిగి ఉంటే అమ్ముకునే హక్కు లభించనుంది. దీంతో పాటు 12 ఏళ్ల పాటు ఇనాం భూముల్ని అనుభవిస్తున్న వారికి ఆయా భూములపై సర్వహక్కులు లభించనున్నాయి. ఈ మేరకు ఉద్దేశించిన ఎపి చుక్కల భూములు పున: పురిష్కార సవరణ బిల్లు ఆంధ్ర ప్రాంత ఇనామ్‌ల సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్రంలో భూ సురక్ష పథకం పూర్తయితే భూ వివాదాలకు ఆస్కారం లేని రైతులు హక్కు, యాజమాన ్య పత్రాలు లభిస్తాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి అని లక్కిరెడ్డిపల్లె బాలుర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి మరువలేనిదన్నారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న జయప్రకాష్, సుబ్బారెడ్డి, అమృతవల్లి, జరీనా, ఉపాధ్యాయులను బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అష్రఫ్ అలీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలి

– పుత్తా నరసింహారెడ్డి

పెండ్లిమర్రి, మార్చి 20, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం, పులపత్తూరు గ్రామాల్లో జరిగిన పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పులపత్తూరు, నందిమండలం గ్రామ పంచాయతీలను సందర్శించి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈయన వెంట మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు కిశోర్‌రెడ్డి, సుబ్బయ్య, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడీపై ప్రజలకు అవగాహన కల్పించండి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 20, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక విశ్వ భారతి హైస్కూలులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల్లో పోషకాలను పెంపొందించుటకు ప్రజలు చిరుధాన్యాలను వాడాలన్నారు. చిరుధాన్యాల వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలపైనే అవగాహన పెంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం పౌష్టికాహారాన్ని వివిధ వంటల రకాలలో తయారు చేసి పిల్లలకు పెట్టాలన్నారు. ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య అంగన్‌వాడీ పంచాయతీ సెక్రటరీ మహిళా పోలీసులు సహకరించాలన్నారు. ప్రతిఒక్కరూ చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించి చిరుదాన్యాలు ప్రతి ఒక్క కుటుంబం వాడేటట్లు చూడాలన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా అధినేత చంద్రబాబును కలిసి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :



తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కలిశారు. ఇటీవల జరిగిన పలు ఎమ్మెల్సీ స్థానాల్లో తెదేపా అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో సోమవారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి విజయం టీడీపీ కుటుంబ విజయంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు నిర్వహించారు. ఈ విజయం అందరికీ స్ఫూర్తి దాయకం అని చంద్రబాబునాయుడు అభినందించారు. ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేతకు, ఎన్నికల అఖండ విజయాన్ని అందించి సహకరించినందుకు పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటెక్ రవి, ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందు పరచాలి

పులివెందుల రూరల్, మార్చి 20, ప్రభాతవార్త :



ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్‌మేషన్ సిస్టమ్ పోర్టల్‌లో డేటాను పొందు పరచాలని జిల్లా డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతికళ పేర్కొన్నారు. పులివెందులలోని మున్సిపల్ కార్యాలయం నందు సోమవారం పులివెందుల డివిజన్ పరిధిలోని ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్‌కు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఐహెచ్‌ఐపి, ఐరాడ్, సీఆర్‌ఎస్, తదితర వాటి మీద ఆమె అవగాహన కల్పించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా, టీడీ కేసులను నమోదు ఏసే డేటాను ఐహెచ్‌ఐపి పోర్టల్‌లో నమోదు చేయాలని, దీంతో సకాలంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. వ్యాధులను నివారించేందుకు వీలవుతుందన్నారు. డిప్యూటి డెమో మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్స్ స్కాన్ సెంటర్స్ అన్నీ చట్ట ప్రకారం ఆన్‌లైన్ చేయాలన్నారు. స్కాన్ సెంటర్‌లో ఎవరికి కానీ ఆడ, మగ అని చెప్పరాదన్నారు.

## దెబ్బతిన్న పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే

వీరపునాయునిపల్లె, మార్చి 20, ప్రభాతవార్త :



వీరపునాయునిపల్లె మండలంలోని తంగేడుపల్లె, కదిరేపల్లె గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను కమలాపురం ఎమ్మెల్యే వి.రవీంద్రనాథ రెడ్డి సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, తదితర పంటలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథరెడ్డి, మైనింగ్ డైరెక్టరు వీరప్రతాప్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టరు విజయరామరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు సాయికాంత్‌శర్మ, మైనింగ్ రాష్ట్ర డైరెక్టరు వీరప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ రఘునాథరెడ్డి, మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సైన్స్‌పై మక్కువ పెంచేందుకే ప్రదర్శనలు

– ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి

సంబేపల్లి, మార్చి 20ప్రభాతవార్త:



విద్యార్థుల సృజనాత్మకతను పదును పెట్టేందుకు సైన్స్‌పై మక్కువ పెంచేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. 2023 ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో పాల్గొని విజేతలైన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 32 మంది విద్యార్థులకు క్రియాసంస్థ అందించిన సర్టిఫికె ట్లు, మెడల్స్‌ను సోమవారం సాయంత్రం ఆయన పాఠశాలలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తమ ఆలోచనలకు అనుగుణంగా ప్రాజెక్టులు తయారు చేశారని అన్నారు. బాల శాస్త్రవేత్తలను ప్రోత్సహించిన కాకినాడకు చెందిన క్రియ సంస్థకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు రామయ్య, నబి సాహెబ్, రామకృష్ణ, ఉమాదేవి, రెడ్డెయ్యరెడ్డి, జయరామ నాయక్, జోసెఫ్‌లు పాల్గొన్నారు.

## తిరుణాళ్లకు వెళ్తున్న చాందిని బండ్లు

ఘనంగా ఎల్లమ్మ తిరుణాల

గాలివీడు, మార్చి 20ప్రభాతవార్త:



మండలంలోని గరుగుపల్లె పంచాయతీ కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ జాతర ఘనంగా జరిగింది. ఆదివారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాందిని బండ్లను తిప్పారు. చాందిని బండ్ల కోలాటాలు, నృత్యాలు వంటి ప్రదర్శనలు ప్రజలను ఆకర్షించాయి. సోమవారం ఉదయం అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తిరుణాల మహోత్సవానికి ఇచ్చేశారు. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్థానిక ఎస్ఐ వెంకటశివకుమార్ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

– ఐసిడిఎస్ పీడి ధనలక్ష్మీ

రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకురాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మీ సోమవారం తెలిపారు. జిల్లాలో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు (23), సహాయకురాలు (80), మినీ అంగన్వాడీ కార్యకర్తలు (9) పోస్టుల భర్తీ కొరకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నియామకపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆర్టీసి బస్సు- పెట్రోల్ ట్యాంక్ ఢీ

– 5 మందికి తీవ్ర గాయాలు

రామాపురం, మార్చి 20ప్రభాతవార్త:



కర్నూలు–చిత్తూరు రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ఐరన్ హోటల్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి బస్సు - పెట్రోల్ ట్యాంక్ ఢీకొని 5 మందికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టణానికి చెందిన లక్ష్మీదేవి, చిన్నక్క, పెద్ద రెడ్డెమ్మ, అమృతబిలు ఎపి04 జెడ్ 0127 నెంబర్ గల ఆర్టీసి బస్సు కడప నుంచి రాయచోటికి వస్తుండగా రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ఐరన్ హోట్‌ల సమీపానికి ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టాక్ చేయబోయి ఎదురుగా వస్తున్న రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ఎపి04 వై 9129 నెంబర్ గల పెట్రోల్ ట్యాంక్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో ఆర్టీసి డ్రైవర్ అల్లాబకాస్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స కోసం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## శ్రీ వీరభద్ర స్వామి పల్లకి సేవ

రాయచోటి టౌన్, మార్చి 20ప్రభాతవార్త:



శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో సోమవారం పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. సోమవారం స్వామి అమ్మవారి పల్లకి ఉత్సవంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. అనంతరం అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కృష్ణయ్య స్వామి, శంకర్‌స్వామి, చంద్రశేఖర్‌స్వామి, శశిధర్‌స్వామి, నాగేశ్వరస్వామి, మల్లికార్జునస్వామిలు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు నాగభూషణం, సురేష్‌కుమార్, ఆలయ ఈవో డివి. రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ సొంత నిధులతో బస్సుషెల్టర్

రైల్వేకోడూరు రూరల్, మార్చి 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని చిట్వేలి రోడ్డు నందు నూతన హంగులతో ప్రయాణికులకు నీడగా నూతనంగా బస్సుషెల్టర్ నిర్మాణాన్ని రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి వేగవంతంగా నిర్మిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రయాణికులు నిలబడుకొనేందుకు చోటు లేకుండడంతో ఎట్టకేలకు ఉపసర్పంచ్ తోట శివసాయి సొంత నిధులతో చక్కటి బస్సుషెల్టర్ నిర్మాణాన్ని చేపట్టారు. పట్టణంలో మొదటగా టోల్‌గేట్ నందు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అత్యంత అద్భుతంగా బస్సుషెల్టర్ నిర్మాణాన్ని చేపట్టి పట్టణంలో వందలాది మంది అభిమానాన్ని ధ్వజారెడ్డి చూరగొన్నారు. అదేకోవలో ఉపసర్పంచ్ తోట శివసాయి కూడ ప్రయాణికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని నూతన హంగులతో బస్సుషెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేసి ఉగాదికి విజయవంతంగా ప్రయాణికుల సేవలు బస్టాండు నిర్మాణాన్ని చేపట్టి పట్టణంలో మంచిపేరును తోట శివసాయి సొంతం చేసుకొన్నారు. ఉగాది సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించాలి

దువ్వూరు, మార్చి 20, ప్రభాతవార్త:



మండలంలో ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీలను, అలాగే వ్యక్తిగతంగా గృహ నిర్మాణాల చేపట్టిన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఎంత మేరకు గృహాలు నిర్మించుకున్నారు, ఏ మేరకు పూర్తయ్యాయని తెలుసుకున్నారు. వచ్చే వారానికి పురోగతి కల్పించాలన్నారు. దువ్వూరు, చింతకుంట గ్రామాల్లో వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులలో జనన, మరణాలను నమోదు చేయాలి

మార్చి 31 లోగా ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి

బద్వేలు అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త :



మార్చి 31 లోగా ప్రైవేట్ ఆసుపత్రులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ఎన్జీవో హోంలో బద్వేలు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లతో డివిజన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రతి చికిత్సను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలు, మరణాలు ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టీబి కేసులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రోడ్ ప్రమాదాలు జరిగినపుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఆసుపత్రిలో స్కానింగ్ రిపోర్టులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా గణాంక అధికారి జార్జి మాట్లాడుతూ రోగులకు అందించే సేవలు, హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. డెమో ప్రమీల మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ చేయరాదని, ఫారం–ఎఫ్ తప్పనిసరిగా నమోదు చేయాలని, స్కానింగ్, అబార్షన్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని పలువురు వైద్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు వెంగయ్య, వెంకటేశ్వర్లు, జనార్ధన్, డా॥ రాంప్రతాప్ రెడ్డి, డా॥ క్రాంతి కుమార్, డా॥ సంపత్, డా॥ హరి కిరణ్, డా॥ కోటా సుమన్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోషియేషన్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, బద్వేలు, పోరుమామిళ్ళ, మైదుకూరు ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు రెండు పూటల బయోమెట్రిక్ తప్పనిసరి

రామాపురం, మార్చి 20ప్రభాతవార్త:



గ్రామ సచివాలయం ఉద్యోగులు ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ తప ్పనిసరిగా వేయాలని రామాపురం ఎంపిడివో హైదర్‌వల్లి అన్నారు. మండలంలోని గువ్వలచెరువు, గోపగుడిపల్లి, కసిరెడ్డిగారిపల్లి గ్రామ సచివాలయాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలను పరిశుభ్ర ంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు సంబంధించిన రికార్డులను సక్రమంగా రాయాలని ఆయన అన్నారు. సచివాలయాలకు వచ్ే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడే పరిష్కరించాలన్నా రు. ఒక వేళ పరిష్కారం కానీ ఏమైనా సమస్యలు ఉంటే ఆయా శాఖల మండల అధికారులకు తెలియజేయాలన్నారు. పింఛన్లు, హౌసింగ్, పంట నమోదు కార్యక్రమాలు గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఆయన ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ఎక్కడైనా ఆఫీస్ పని పైన వెళ్లాలన్న సెలవు కావాలంటే మినిట్ బుక్‌లో రాయాలని, సెలవు కావాలంటే ఆయా గ్రామాల కార్యదర్శిలకు తప్పక తెలియజేయాలన్నారు. ఒకవేళ కార్యదర్శి సెలవుపై వెళ్లాలంటే డిజిటల్ అసిస్టెంట్‌కు తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు నాగమణి, నాగేశ ్వరి, స్రవంతి, సచివాలయ

## పంటనష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులతో దెబ్బతిన్న అరటి, దోస పంటలను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. హస్తవరం, చెర్లోపల్లె, లింగరాజుపల్లె గ్రామాల్లో పర్యటించారు. చేతికొచ్చిన పంట ప్రకృతి వైపరీత్యాలతో పనికిరాకుండా పోయిందన్నారు. అకాల వర్షాలు రైతుల వెను ్న విరిచాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంట చేజారడంతో రైతులు కోలుకోలేని దెబ్బ తిన్నారన్నారు. అరటి రైతులు ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేసి పంట చేతికి వస్తుందన్న ధీమా ఉన్న సమయంలో వర్షం వల్ల నాశనం అయిపోయాయన్నారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో చట్టాల్లో మార్పు తీసుకువచ్చి రైతులకు ఏ పంటనష్టం జరిగితే ఆ మేరకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, జికె నాగరాజు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనను వెలికితీసేందుకే టెక్ మారథాన్

ఎఐటిఎస్ ఇడి అభిషేక్‌రెడ్డి

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే టెక్ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అన్నమాచార్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. 3 రోజుల పాటు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన టెక్ మారథాన్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు తమ సత్తా చాటేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ప్లేస్‌మెంట్‌లో ప్రతిభను చాటి ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులు ఎం.అభిరూప, ఎం.అయ్యావారమ్మ, భవ్యశ్రీ, ఎం.హసీనాబీ, ఆర్.హైందవిలకు బ్లూమింగ్ టెక్నాలజి ప్రాజెక్టు కింద మొదటి బహుమతిని అందజేశారు. అలాగే టి.సువర్ణ, వి.సుదర్శన్‌రెడ్డి, బి.సువర్ణ, వి.వంశీకృష్ణ, ఎం.విష్ణువర్ధన్‌రెడ్డిలకు ద్వితీయ బహుమతి, తృతీయ బహమతులను కూడా ప్రతిభ చూపిన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్‌ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, మౌలిక వసతులు కల్పించాలి



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త.

రంజాన్ మాసం సందర్భంగా మసీదుల చుట్టుపక్కల ప్రాంతాల పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ సి ఎస్ కాజా మొహిద్దిన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు వైయస్ మహమూద్గౌడ్ షేక్ మునీర్‌లు మున్సిపల్ కమిషనర్ కు సోమవారం విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు వినతి పత్రం అందజేశారు ఈనెల 23న రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పట్టణంలోని ముస్లిం మైనారిటీ వార్డులు మరియు మసీదుల చుట్టుపక్క ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే విధంగా దృష్టి సారించాలని కోరారు. అవసరం ఉన్నచోట వీధి దీపాలకు మరమ్మత్తులు అనుకూలమైన సమయాలలో మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరారు.రంజాన్ పండుగ సందర్భంగా కుర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు జరుపుకునేందుకు అవసరమైన చలువ పందిర్లు ఎయిర్ కూలర్లు చేతులు కాళ్లు కడుగుకునేందుకు నీరు సదుపాయాలను కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారిని సత్కరించిన ఉపాధ్యాయులు

రాయచోటి టౌన్, మార్చి 20ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన సాయిరాం పురుషోత్తంకు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంబేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు సోమవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూల బొకేను ఇచ్చి దుశ్శాలువతో సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తమ తోడ్పాటును అందిస్తామని ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు.

## నోటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య

రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:

ప్రజలు నోటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం ఏరియా ఆస ్పత్రిలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఎన్సిడి సౌజన్యంతో నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీని డాక్టర్ కొండయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 20వ తేదీ నోటీ వ్యాధులు రాకుండా ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని వారిలో చైతన్యం కోసం ఈ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్‌సుందర్, డాక్టర్ శేషగిరి, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ ఖదీర్‌బాషా, రాయచోటి టౌన్ వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, ఆశా

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంజిపురం బాలికకు ప్రథమ బహుమతి

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



అమలాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మండలంలోని ఎంజిపురానికి చెందిన సౌమ్య ప్రథమ బహుమతి సాధించింది. సౌమ్య ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో చదువుతోంది. వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి మెడల్ సాధించిన సౌమ్య తమ గ్రామానికి చెందిన విద్యార్థిని కావడంతో పాటు డిబిఎన్ స్కూల్లో చదివిందని, ఇది తమకెంతో గర్వకారణమని కరస్పాండెంట్ కె.శరత్‌కుమార్‌రాజు పేర్కొన్నారు. సౌమ్యను ఆయన అభినందించారు.

## 173 ఎకరాల్లో పంటనష్టం

ఉద్యానశాఖ అధికారి సురేష్‌బాబు

నందలూరు, మార్చి 20 ప్రభాతవార్త



రాజంపేట మండలంలోని గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలతో 173 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని ఉద్యానవనశాఖ అధికారి జి.సురేష్‌బాబు తెలిపారు. హస్తవరం, పెద్ద కారంపల్లె, ఆకేపాడు రైతుభరోసా కేంద్రాల పరిధిలో దెబ్బతిన్న అరటి పంటలను ఆయన, ఆర్‌బికెల సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. 168 ఎకరాల్లో అరటి, ఐదు ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతుల తుది జాబితాను సిద్ధం చేసి నష్టపరిహారం అందేలా నివేదికలు పంపుతామన్నారు. కార్యక్రమంలో విహెచ్‌ఎలు శివప్రసాద్, రామ్మోహన్ రాజు, సంపూర్ణ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు

– గాజుల ఖాదర్‌బాషా

రాయచోటి, మార్చి 20ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య రాష్ట్రంలో అధికారం శాశ్వతం కాదని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాసా అన్నారు. సోమవారం రాయచోటి పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అహంకారంతో టిడిపి ఎమ్మెల్యేలపై దాడి చేయడం దుర్మార్గ చర్య అన్నారు. ప్రజలు ఓటు వేసింది గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారానికి అయితే వైసిపి ఎమ్మెల్యేలు గుండాయిజం, రౌడీయిజం చేయడం జరుగుతుందన్నారు. జివో నెం.1పై శాసనసభలో చర్చకు టిడిపి పట్టుపడితే సమాదానం చెప్పలేక దాడులకు దిగుతున్నారన్నారు. ఇలాంటి దాడులు జరుగుతున్న శాసన సభ స్పీకర్ ఏమి మాట్లాడకుండా ఉండడం దారుణమన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, హరి, అమర్నాథ్‌రెడ్డి, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు అమ్మవారిశాలలో పంచాంగ శ్రవణము

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త.

22వ తేది బుధవారము స్వస్తిశ్రీ శోభ కృతానామ సంవత్సర ఉగాది పర్వదిన శుభ సందర్భముగా "శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానము" అమ్మవారిశాల నందు సాయంత్రము 5 గంటలకు "పురాణ రత్నాకర" "జ్యోతిష భాస్కర" శ్రీ మాన్ గడ్డమణుగు తేజస్విశర్మగారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణము జరుగనని, వర్ధమాన గాయకులు సాయి చరణ్ శ్రీ లలితా గార్లచే భక్తి సంగీత లహరి కార్యక్రమము జరుగునని ఆర్యవైశ్య సభవారు ఒక ప్రకటనలో తెలిపారు . కావున భక్త మహాశయులందరూ పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవి మాత అనుగ్రహము పొందవలసి నదిగా కోరారు.